## మూడు నామినేషన్ల తిరస్కరణ

మణుగూరు టౌన్, నవంబర్13: పినపాక అసెంబ్లీ స్థానినిక దాఖలైన మొత్తం 25 నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్ సోమవారం పరిశీలించారు. మూడు నామినేషన్లు తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈ నెల 15తో ముగుస్తుంది. ఆ తర్వాత, అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

### వాహన తనిఖీలు

కారేపల్లి,నవంబర్ 13 : కారేపల్లి క్రాస్‌రోడ్‌లో అంతర్‌జిల్లా చెక్‌పోస్ట్ వద్ద సోమవారం సీఐ తిరుపతిరెడ్డి, కారేపల్లి, కామేపల్లి ఎస్సైలు పుష్పాల రామారావు, ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిపై వెళ్లే ప్రతీ వాహనాన్ని ఆపి క్షణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల బ్యాగులు, సంచ్‌లను తనిఖీ చేశారు. తనిఖీ సిబ్బందికి వాహనదారులు సహకరించాలని కోరారు.

### నేడు కిసాన్ మేళా

వైరాటౌన్, నవంబర్ 13 : స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై మంగళవారం కిసాన్ మేళా జరుగుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ తెలిపారు. శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తిలో యాజమాన్య పద్ధతులు, వరికి ప్రత్యామ్నాయ యాసంగిలో వేసుకునే పంటలు, వివిధ పంటలపై సలహాలు సూచనలు ఇస్తారని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

### ఆశీర్వదించండి..

వైరాటౌన్, నవంబర్13 : వైరా నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని మీ బిడ్డలా ఆశీర్వదించి అండగా ఉండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్ అన్నారు. ఏన్కూరు మండలం నూకాకలంపాడు, జన్నారం, కోనెపాలెం, గార్లవొడ్డు, ఏన్కూరులో సోమవారం ఆయన ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను సీఎం కేసీఆర్ రూపొందించారని చెప్పారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే నాయకులను నమ్మవద్దని, కాంగ్రెస్ గెలిస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. కార్యక్రమంలో ఏన్కూరు జడ్పీటీసీ బాదావత్ బుజ్జితో పాటు పలువురు బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముమ్మర ప్రచారం

కారేపల్లి,నవంబర్ 13 : బీఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ మదన్ లాల్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ మండల నాయకులు సోమవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపంచాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్‌లెవల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొణిజర్ల, నవంబర్13: నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ విజయాన్ని కాంక్షిస్తూ పలుగ్రామాల్లో ఆ పార్టీ శ్రేణులు సోమవారం ప్రచారం నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాలంటే బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ప్రతిఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని తీగలబంజరలో యువకులు స్థానిక ముత్యాలమ్మ అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.



బూర్గంపహాడ్: మాట్లాడుతున్న రేగా కాంతారావు



మణుగూరు టౌన్: ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే, అభ్యర్థిరేగా కాంతారావు



మణుగూరు టౌన్: వేదికపై నృత్యం చేస్తున్న ఎంపీలు కవిత, రవిచంద్ర, ఎమ్మెల్యే రేగా

# సీఎం సభకు ప్రభం'జనం'..
# 'విజయా'నందం



బూర్గంపహాడ్: సీఎం కేసీఆర్ జ్ఞాపిక ఇస్తున్న తాటి



బూర్గంపహాడ్: సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత



కరకగూడెం: సభకు వెళ్తున్న ప్రజలు



ఆళ్లపల్లి: సభకు వెళ్తున్న ప్రజలు







మణుగూరు టౌన్: సభకు వెళ్తున్న ప్రజలు

మణుగూరు టౌన్/బూర్గంపహాడ్/సారపాక, నవంబర్ 13: బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో సీఎం ఆశీర్వాద సభకు జనం ప్రభంజనంలా పోటెత్తారు. సభకు ముందు కళాకారులు ఆటపాటలతో సందడి చేశారు. వేదిక ముందు జన ప్రభంజనాన్ని చూసిన బీఆర్‌ఎస్ నాయకులు.. 'సభ విజయవంతం.. మన గెలుపు ఖాయం' అనే ధీమాతో, ఆనందంతో కళాకారులతో కలిసి వేదికపై స్టెప్పులేశారు. అభ్యర్థి రేగా కాంతారావు కూడా 'విజయా'నందంతో వారితో కలిసి ఆడారు. తెలంగాణతోపాటు ఇతర దేశాల్లోనూ హోరెత్తుతున్న 'గులాబీ జెండాలమ్మా రామక్క... గుర్తు గుర్తుంచుకో రామక్క... కారును గుర్తుంచుకో రామక్క' పాటను ఏపూరి సోమన్న ఆలపించారు. దీనికి ఎమ్మెల్యే అభ్యర్థి కాంతారావు నర్తించారు. ఆయనకు ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, మాలోత్ కవిత కూడా జత కలిశారు. వేదికపై ఇలా పార్టీ పెద్దలు.. వేదిక ముందు బీఆర్‌ఎస్ శ్రేణులు.. స్టెప్పులతో సందడి సందడి చేశారు.

### పుష్పగుచ్ఛం అందించిన కామిరెడ్డి శ్రీలత

బూర్గంపహాడ్, నవంబర్ 13: లక్ష్మీపురం సభావేదికపై ఆసీనులైన సీఎం కేసీఆర్‌కు జడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత పుష్పగుచ్ఛం అందించారున. తన మండలంలోని లక్ష్మీపురంలో సభకు రావడం ఎంతో ఆనందంగా ఉందని సీఎంతో అన్నారు.

### సీఎం కేసీఆర్‌కు వీడ్కోలు

సారపాక, నవంబర్ 13: సభానంతరం తిరుగు ప్రయాణమైన సీఎం కేసీఆర్‌కు హెలీప్యాడ్ వద్ద నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కోనేరు చిన్ని, అభ్యర్థి రేగా కాంతారావు, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, బండి పార్థసారథి రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్సీ, భద్రాచలం ఇన్‌చార్జ్ తాతా మధు కలిసి వీడ్కోలు పలికారు.

### దారులన్నీ లక్ష్మీపురం వైపే..

మణుగూరు టౌన్/ఆళ్లపల్లి/కరకగూడెం, నవంబర్ 13: బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురంలో సీఎం సభకు మణుగూరు, ఆళ్లపల్లి, కరకగూడెం మండలాల నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు.

### గడప గడపకూ ప్రచారం

మణుగూరు టౌన్, నవంబర్ 13: రేగా కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని విజయనగరం గ్రామంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ముత్యం బాబు ఆధ్వర్యంలో నాయకులు సోమవారం విస్తృతంగా ప్రచారం చేశారు. బుద్దరాజు నవీన్‌బాబు, మట్టపల్లి సాగర్ యాదవ్, పెండ్యాల నాగేశ్వరరావు, కంటే సురేష్, తాడిపల్లి ప్రభుదాస్, అక్కి నర్సింహారావు, సోయం కృష్ణ, కంపెర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 13: మండలంలో నాయకులు ప్రచారం చేశారు. భద్రయ్య, బాడిశ మహేష్, మొగిలిపల్లి నర్సింహారావు, పటేల్ కామేశ్వరరావు, పూనెం నర్సింహారావు, సుతారి నరేష్ పాల్గొన్నారు.